



APTEL/25/A5250

మన రాజధాని
# రక్షణ
నిజం మా బలం

ఎడిటర్ : నరేంద్ర

గుంటూరు | సంపుటి : 1 | సంచిక : 96 | పేజీలు : 4 | బుధవారం 8 ఏప్రిల్ 2026 | వెల : 4/-

## ఇంధన కొరతతో పాకిస్థాన్‌లో
## స్మార్ట్ లాక్ డౌన్



తీవ్ర ఆర్థిక సంక్షోభం, ఇంధన కొరతతో కొట్టుమిట్టాడుతున్న పాకిస్థాన్ ప్రభుత్వం పలు ప్రాంతాల్లో కఠిన నియంత్రణలు అమలు చేస్తోంది. విద్యుత్ వినియోగాన్ని తగ్గించేందుకు రాత్రి వేళల్లో దుకాణాలు, వ్యాపార సంస్థల పనివేళలను పరిమితం చేస్తూ కొత్త ఆదేశాలు జారీ చేసింది.

వివరాలు 2లో..



## జల సంరక్షణపై అవగాహన పెంచాలి


- జల్ జీవన్ మిషన్ 2.0లో నీటి సంరక్షణకు అధిక ప్రాధాన్యం
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- భూగర్భ జలాల పెంపు, నీటి వృథా నివారణకు 100 రోజుల ప్రత్యేక డ్రైవ్ ప్రారంభం

రాష్ట్రంలో నీటి వనరుల సంరక్షణ అత్యవసరమని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. గ్రామీణ తాగునీటి సరఫరా వ్యవస్థలో జల వనరుల స్థిరత్వంపై నిర్వహించిన వర్క్‌షాప్‌ను ప్రారంభిస్తూ నీటి వినియోగంపై ప్రజల్లో చైతన్యం పెంచాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తు తరాల కోసం ప్రతి నీటి చుక్కను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

2

# రూ.39,436 కోట్ల ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ ఆమోదం

- క్వాంటం వ్యాలీలో 3 సంస్థల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్
- సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా రాయలసీమ
- ఎస్ఐపీబీ సమావేశంలో సీఎం చంద్రబాబు
- ఉత్పాదనకు అనుగుణంగా భవిష్యత్తులో ఆ విద్యుత్ ను ఇతర రాష్ట్రాలకు సరఫరా చేసేలా ట్రాన్స్ మిషన్ లైన్లను కూడా సిద్ధం చేసుకోవాలి
- ప్రత్యేకించి రాయలసీమ జిల్లాల్లో సౌర విద్యుత్ ఉత్పత్తి చేసే సామర్థ్యానికి అనుగుణంగా పెట్టుబడులను ఆకర్షించాలి



**అమరావతి**

రాష్ట్రంలో సౌర విద్యుత్ ఉత్పత్తి చేసే పూర్తి సామర్థ్యాన్ని వినియోగించుకునేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రత్యేకించి రాయలసీమ జిల్లాల్లో సౌరవిద్యుత్ ప్రాజెక్టులను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసి పునరుద్పాదక విద్యుత్ ను తయారు చేసుకునేందుకు వీలుందని ఆయన సూచించారు. దీనికి అనుగుణంగా ఈ రంగంలో పెట్టుబడులను ఆకర్షించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగే ఉత్పాదనకు అనుగుణంగా భవిష్యత్తులో ఆ విద్యుత్ ను ఇతర రాష్ట్రాలకు సరఫరా చేసేలా ట్రాన్స్ మిషన్ లైన్లను కూడా సిద్ధం చేసుకోవాలని సీఎం సూచించారు. సచివాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 16వ ఎస్ఐపీబీ సమావేశం - మిగతా3లో




### కేరళ, పుదుచ్చేరి, అసోంలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి తెర

- ప్రచారానికి చివరి రోజున కావడంతో అన్ని పార్టీలు హోరాహోరీగా ప్రచారం
- కేరళ, పుదుచ్చేరి, అసోంలో ఏప్రిల్ 9న జరగనున్న పోలింగ్
- మే 4న వెలువడనున్న ఎన్నికల ఫలితాలు
- ఏప్రిల్ 9న అసోంలో పోలింగ్ జరగనుండగా మొత్తం 126 స్థానాల్లో బరిలోకి దిగిన 722 మంది అభ్యర్థుల భవితవ్యం తేలనుంది

2లో

## ఇరాన్‌పై దాడులకు ట్రంప్ గడువు దగ్గర





హర్మ్యూజ్ జలసంధిని తెరవాలని ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గడువు విధించారు. నిర్ణీత సమయంలో చర్యలు తీసుకోకపోతే తీవ్ర దాడులు చేస్తామని హెచ్చరించారు. అమెరికా సైన్యం ఇప్పటికే బాంబర్ విమానాలను సిద్ధం చేస్తోంది.

2లో

## రుషికొండ ప్యాలెస్‌కు కొత్త రూపురేఖలు



- ప్రజల సందర్శనకు అనుమతి, ప్రభుత్వానికి ఆదాయ వనరుగా మారుస్తాం -- మంత్రి కందుల దుర్గేష్
- ఐదు సమావేశాల అనంతరం తుది నివేదికను సీఎం చంద్రబాబుకు సమర్పించనున్న కేబినెట్ సబ్ కమిటీ

విశాఖపట్నంలోని రుషికొండ భవనాలను ప్రజల సందర్శనకు అందుబాటులో ఉంచుతూ ప్రభుత్వానికి ఆదాయం వచ్చే విధంగా వినియోగించాలనే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ అంశంపై ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీ ఐదోసారి సమావేశమై పలు ప్రతిపాదనలను పరిశీలించింది. త్వరలో తుది నివేదికను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు అందజేయనున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.

2

## కందుల కొనుగోలు మే 4 వరకు పొడిగింపు

రైతులకు ఊరటనిచ్చేలా కేంద్రం నిర్ణయం
మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
ధర మద్దతు పథకం కింద కొనుగోలు కొనసాగింపు

రాష్ట్రంలో కందుల కొనుగోలు గడువును మే 4 వరకు పొడిగించినట్లు వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడుతెలిపారు. ఖరీఫ్ 2025--26 సీజన్‌కు సంబంధించిన కందుల కొనుగోలుకు కేంద్రం అనుమతి ఇచ్చిందన్నారు. రైతులు తమ పంటను నష్టపోకుండా విక్రయించుకునేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.



## అక్రమాస్తుల కేసులో అధికారి అరెస్ట్





**తాడేపల్లి రక్షణ న్యూస్**

ఆంధ్రప్రదేశ్ దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శాంతి శాంతిని అక్రమ ఆస్తుల కేసులో అవినీతి నిరోధక శాఖ అధికారులు అరెస్ట్ చేశారు. అధికారిక ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టినట్లు వచ్చిన సమాచారం మేరకు అధికారులు ఆమె నివాసంలో సోదాలు నిర్వహించారు.

తాడేపల్లి ప్రాంతంలోని శాంతి నివాసంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు దాదాపు పది గంటల పాటు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ సోదాల్లో భారీగా బంగారం, నగదు మరియు ఆస్తులకు సంబంధించిన పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. అధికారిక వేతనానికి మించి భారీ స్థాయిలో ఆస్తులు ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించిన నేపథ్యంలో ఆమెపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. అనంతరం శాంతిని తాడేపల్లి నుంచి అవినీతి నిరోధక శాఖ అధికారులు కోర్టుకు తరలించారు. సోదాల్లో లభించిన పత్రాలు, ఇతర ఆధారాల ఆధారంగా ఆస్తుల వివరాలను పూర్తిగా పరిశీలిస్తున్నామని అధికారులు తెలిపారు. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు త్వరలో వెల్లడించనున్నట్లు అవినీతి నిరోధక శాఖ పేర్కొంది.



## ప్రేమకు ఎత్తు అడ్డుకాదని చాటిన జంట

కృష్ణా జిల్లా మచిలీపట్నంలో ప్రేమకు ఎత్తు, రూపం, కులం అడ్డుకాదని నిరూపిస్తూ ఓ యువజంట వివాహం చేసుకుంది. కుటుంబ సభ్యుల వ్యతిరేకత మధ్య ప్రేమను నిలబెట్టుకున్న ఈ జంట పోలీసులను ఆశ్రయించి రక్షణ కోరింది.

2లో

## అగ్నిమాపక శాఖకు ఆధునిక వాహనాలు

రూ.252.93 కోట్లతో అగ్నిమాపక శాఖ ఆధునీకరణకు చర్యలు
అమరావతి పరేడ్ మైదానం నుంచి వాహనాలను ప్రారంభించిన ముఖ్యమంత్రి
ప్రజల ప్రాణాల రక్షణకు ఆధునిక పరికరాలు అవసరమని సూచన

అమరావతిలో అగ్నిమాపక శాఖ ఆధునీకరణలో భాగంగా నూతన వాహనాలు, పరికరాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. పరేడ్ మైదానం నుంచి జెండా ఊపి వాహనాలను ప్రారంభించిన ఆయన అగ్నిమాపక శాఖను మరింత బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు. ప్రజల ప్రాణాలను కాపాడడమే అగ్నిమాపక సిబ్బంది ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.

2







